# సుబ్బారావు - సర్వెంట్ మెయిడూ!

అబ్బూరి గౌరీలక్ష్మి

సుబ్బారావ్ పేరు తాతగారిది. కోపం కూడా ఆయనదే. పేరుముందు వీర వెంకట పెట్టుకుని సౌమ్యంగా ఉండడం రూల్స్‌కి విరుద్ధం అని లేత వయస్సులోనే గ్రహించినవాడై మన సుబ్బారావ్ మూడేళ్ళ వయసు నుంచే సీరియస్‌గా ఉండడం అలవాటు చేసుకున్నాడు.

'అబ్బాయి మావగారి పోలిక' అని తల్లి మురిసి నప్పటికీ 'ఏడ్చినట్టుంది. తాను బతికున్నంత కాలం మోడు మొహంతో జనాన్ని కాల్చుకు తిన్నది చాలక మళ్ళీ నా కడుపునే పుట్టి నా శేష జీవితమంతా ఆయన విసుగు మొహం చూసేట్టుగా ఏర్పాటు చేసుకున్నాడు. అని తండ్రిమీద పీకల వరకూ కోపం వచ్చింది. సుబ్బారావ్ తండ్రికి కానీ ఏం చేయలేగలదు? చనిపోయిన వాళ్ళమీద పోట్లాడ లేదు కదా! అలా అని కనీసం ఎవరి దగ్గరన్నా తిడతామన్నా చనిపోయిన వాళ్ళను తిట్టకూడదన్న క్లాజు క్రింద ఆపని కూడా చెయ్యలేకపోయాడు. అయిదారేళ్ళ వయసు నుండీ తండ్రి బాలసుబ్బడిని బైటికి తీసుకువెళ్ళి ఇవీ అవి చూపించి పార్కులకి తిప్పి నవ్విద్దామని చూశాడు. సర్కస్‌లో బఫూన్ చర్యల నుంచి రేలంగి హాస్యనటన వరకూ అదే సీరియస్ మొహంతో చూడడమే కాక ఇలా ఎదుటి వారిని నవ్వించడానికి ప్రయత్నించడమే తప్పన్నట్టు ఇంకొంచెం విసుగు ఆ మొహంలో పువ్వుపై పుప్పొడి రాలినట్టు కనబడేది.

కార్టూన్ పిక్చర్‌ని కూడా సుబ్బారావ్ ఇప్పటికీ క్రైమ్‌థ్రిల్లర్ చూసినంత సీరియస్‌గా చూస్తాడు. చుట్టూ కూర్చున్న పిల్లలు కేరింతలు కొట్టడానికి భయపడుతుంటారు. అతని మాడిన పెనం మొహం చూసి మొహాన గుప్పెడు వడ్లు చల్లితే పేలాలై కింద పడతాయని సుబ్బారావ్ తాతగారిని చెప్పకునే వారు. ఇంచుమించు అంతటి హోదానే సంతరించుకున్నాడు సుబ్బారావ్

సరే! అలా ఇలా అంటే చిరాగ్గా ఉంటూనే సుబ్బడు యుక్త వయస్కుడయ్యాడు. కాలేజీలో అతని సీరియస్ నెస్ గొప్ప హీరో వర్షిప్‌కి కారణం అయ్యింది కొందరమ్మాయిలకు. ఓ అమ్మడు తొందరపడి రాసిన ప్రేమలేఖను ప్రిన్సిపాల్ గారికి అందచేసి ఆ పిల్లని వారం రోజులు సస్పెండ్ చేయించాడు సుబ్బారావ్

"ఇదెక్కడి విడ్డూరంరా బాబూ! ఎక్కడన్నా అమ్మాయిలు ప్రిన్సిపాల్‌కి ప్రేమలేఖలు చూపించు కునేదుస్తారు. కానీ నువ్వేమిటిరా?" సుబ్బారావ్ స్నేహితులు జుట్లు పీక్కున్నారు.

"ప్రేమలూ, దోమలూ నాకు చిరాకు. వాటికీ సీరియస్‌నెస్‌కీ పడదు" అని ఒప్పకున్నాడు బుద్ధిగా సుబ్బారావ్.

"అంటే పెళ్ళికూడా చేసుకోవా ఏమిటి?" అన్నారు వాళ్ళు.

"ఉద్యోగం రాగానే చేసుకుంటాలేండ్రా" అని వాళ్ల నోదార్చాడు

సుబ్బారావ్ చదువు పూర్తయ్యింది. ఉద్యోగమూ వచ్చింది. పెళ్ళి సంబంధాలు చూడడానికి సుబ్బారావ్ అంగీకరించాడు. పెళ్ళి చూపుల్లో సుబ్బారావ్ మొహంచూసి అమ్మాయి ఖచ్చితంగా నచ్చలేదని పనమ్మాయితో సహా అంతా అపార్థం చేసుకున్నారు. సుభద్ర సుబ్బరంగా వచ్చిందని కబురందగానే సుభద్రతో సహా అందరూ ఆనందసాగరంలో బుగుందున మునిగి తేలారు.

పెళ్ళిలో వరసైన వాళ్ళెన్ని జోకులు పేల్చినా నవ్వని సుబ్బారావుని చూసి సుభద్ర చిన్నబోయింది. కొంపతీసి లవ్‌లో ఫెయిలయిన కేసు కాదు కదా అన్న అనుమానమూ వచ్చిందామెకి. తొలిరాత్రి పాల గ్లాసు తీసుకుని వయ్యారంగా లక్ష్మీదేవిలా వచ్చిన భార్యను చూసి తన పాతికేళ్ళ చరిత్రలో తొలిసారి మధురంగా నవ్వాడు సుబ్బారావ్.

ఆ నవ్వుచూసిన సుభద్ర శ్రీకృష్ణుని దివ్యరూప సందర్శనము చేసుకున్న అర్జునినిలా సర్వం గ్రహించినదై మనసారా సుబ్బారావ్ అర్థాంగైపోయింది. ఎంత భర్తని అర్థం చేసుకున్నా పోసీ తిక్కల మనిషి అని సరిపెట్టుకున్నా నిత్యజీవితంలో నిరంతరం చిటపటలాడే సుబ్బారావ్‌తో వేగడం కష్టమే అయ్యింది సుభద్రకి.

పెళ్ళయిన కొత్తల్లో "ఏమిటే! మీ ఆయన కోటి రూపాయలిచ్చినా నవ్వేట్టులేడు" అని స్నేహితురాళ్ళు గేలి చేసినప్పుడు "యాంగ్రీయంగ్‌మాన్" అని సరిపెట్టుకున్నా ఇప్పుడు విసుగొస్తోంది.

సొంత కాపురం పెట్టారు. ఇద్దరు పిల్లలు పుట్టారు. ఉద్యోగరీత్యా సుబ్బారావు సిటీలోకొచ్చిపడ్డాడు. ఓ చిన్న బుజ్జి ఇల్లు కూడా కట్టేసుకున్నాడు.

సొంత ఇంట్లో కొచ్చినా ఇంటిని వెయ్యికళ్ళతో కాపాడడం ప్రారంభించాడు. పిల్లలూ, పెళ్లాం ఎంత శుభ్రత పాటించినా ఇంకా ఇంకా విసుక్కుంటూనే ఉంటాడు. "కుర్చీలు బర్రున లాగుతారు వెధవలు. ఒక్కొక్కటైలూ ఎంత రేటో తెలుసా! వాళ్ళలా లాగుతుంటే నా గుండెలు మీద గీత పడినంత బాధ కలుగుతోంది"అంటాడు.

"ఇంతకన్నా అద్దె ఇంట్లో సుఖంగా ఉన్నాను" గొణుక్కుంది సుభద్ర. కొరకొరా చూశాడు సుబ్బారావ్. "ఇంట్లో వెచ్చగా కూర్చుని కేబుల్ సినిమాలు చూసే నీకెలా తెలుస్తుందిలే రూపాయి విలువ" అని వాపోయాడు.

ఓ రోజు సుబ్బారావ్ స్కూటర్ తీస్తూనే ప్రళయకాల ప్రభంజనంలా చెలరేగిపోయాడు

"పనిమనిషి చూశావా? పోర్టికోలో చెత్తంతా నా స్కూటర్ కిందకి తోసేసి నంగనాచిలా వెళ్ళిపోయింది"

"రేపు గట్టిగా చెబుతాను లెండి" మెల్లగా సర్దబోయిన సుబ్బారావ్ ఉగ్రరూపం చూసి మెల్లగా లోపలికి జారుకుంది. ఇక్కడ పనిమనిషి సత్తెమ్మ గురించి తెలుసుకోవాలి. ఆమె బహునాజూకు మనిషి చిన్నప్పటి నుంచీ కప్ప కూడా కడగకుండా పెరిగిన అమ్మాయిని గిన్నెలు తోమమంటే ఎలా తోముతుందో అంత వయ్యారంగా తోముతుందామె గిన్నెలు.

ఆమెకై ఆమె ఇష్టపడి ఫలానా ఇల్లు నువ్వు చేసుకో అంటేనే కొత్త మనిషి రాగలదు తప్ప ఎవ్వరైనా ఆమెపై ఆగ్రహించి కొత్త పనిమనిషిని పెట్టుకోలేరు సరికదా జీవితంలో అసలు పనిమ

22.11.96 ఆంధ్రజ్యోతి వారపత్రిక



నిషినే పెట్టుకోలేరు. కాబట్టి "సత్తెమ్మా! మా బండ రాక్షసి గిన్నెలు నువ్వు తోమలేవు. దయచేసి మరొక పనమ్మాయిని నువ్వే రిక్రూట్ చెయ్యి" అని ఆమెకి సరెండరయిపోతేనే తప్ప గత్యంతరం లేదు. ఇలాంటి వ్యవహారాల్లో దాదాట్టైవు సత్తెమ్మ

ఈ రాజకీయాలన్నీ ఇరుగు పొరుగు నుంచి గ్రహించకముందు పాలవాడితో రహస్యంగా పని మనిషిని వెతకమని చెప్పింది సుభద్ర. మర్నాడు పొద్దున్న తలుపు తెరవగానే అడిగింది సత్తెమ్మ "ఏందమ్మో! కొత్త పనమ్మాయి కావాలన్నావట?" ఎంలా ఉంది ఒళ్ళు అనగానే గుండె జారిపోయింది సుభద్రకి.

"అదీ, అదీ నువ్వు ఆ మధ్య ఒంట్లో బాగాలేదని వారం రోజులు మానేశావే! అవ్వడన్నమాట చేసుకోలేక ఒక రోజు..."ఆ పాలజెటిగ్గా అందామె ధైర్యం కూడదీసుకుంటూ

"ఒళ్ళు బాగా లేకపోతే ఇంక రాననుకున్నావామ్మా?" అంది తీక్షణంగా మొగుణ్ణయితే. అలాగే వదిలేస్తావా అన్న ధోరణిలో

"ఏదో మా బాధ మాది కదా సత్తెమ్మ!" కాళ్ళు పట్టుకున్నట్టుగా అంది. ఆ చూపులకి ప్రసన్నురాలయ్యి "సర్లే! ఏంటో నిన్ను చూస్తే మా పెద్దమ్మ కూతురు యాదొస్తుంది. అందుకే నీ ఇల్లు వదలబుద్ధికాదు". అంది క్షమించేస్తూ

'బతికాన్రాదేవుడా!' అనుకుంటూ నిట్టూర్చి అప్పటి నుంచీ సుభద్ర పనిమనిషికి అణకువగా ఉంటోంది. అనగా "ఏమిటి సత్తెమ్మా! అలా నీరసంగా కన బడుతున్నావే! చాయ్ చెయ్యనా! మీ ఆయన గుర్తొచ్చాడా!" లాంటి కుశల ప్రశ్నలు వెయ్యడం అన్నమాట. అవసరాన్ని బట్టి క్రోసిన్, సారిడన్ లాంటి టాబ్లెట్స్ ఇవ్వడం కూడా.

సుభద్ర ఇలా పనమ్మాయికి లొంగిపడి ఉన్న విషయం సుబ్బారావ్‌కి చూచాయగా తెలిసి భగ్గుమన్నాడు. అది తన అవమానంగా భావించి సత్తెమ్మపై కక్ష పెంచుకున్నాడు.

"పనమ్మాయి రాగానే వియ్యపురాలిని చూసినట్టు ప్రసన్న ముఖంతో ఆహ్వానించి అది వెళ్ళేవరకు దాని వెంటే ఉండి గేటువరకూ సాగనంపుతున్నావ్ ఏంటి కథ?" అడిగాడొకరోజు కనుబొమలెగరేస్తూ.

గతుక్కుమన్న సుభద్ర "చాల్లే ఊరుకోండి! మీ హాస్యతా, మీరూనూ" అనేసి మాట తప్పించింది.

గేటు చప్పుడు కాగానే "ఆ చెత్త సంగతి అడుగుతావా? లేదా? అన్నాడారోజు. తల ఊపింది సుభద్ర

ఆమెకి ధైర్యం సరిపోవట్లేదు. సుబ్బారావే హాల్లో నిలబడి అడగమని సైగచేస్తున్నాడు.



ఇక తప్పదనుకుంటూ మెల్లగా ప్రారంభించింది.

"నిన్న స్కూటర్ తియ్యగానే బోల్డంత చెత్త ఉందట సత్తెమ్మా!" వంచిన తల ఎత్తకుండా గిన్నెలు తోముతూనే "నేనూడ్చేముందే ఈ స్కూటర్ తీసి పక్కకి పెట్టొచ్చు కదా! రేపట్నుంటి అలా చెయ్యమను సార్‌ని. దాని కిందదూరి తుడవడానికి నేనేమన్నా చిన్నపిల్లనా?" అనేసి నవ్వేసింది సత్తెమ్మ.

సుభద్ర కంటే సుబ్బారావే ఎక్కువ ఖంగుతిన్నాడు

"అమ్మదీని తెలివిమండిపోనూ! నాకే పని పెట్టింది. లాయర్ కావాల్సింది"కసిగా అనుకున్నాడు.

"ఏంటా అడగడం నంగినంగిగా" కస్సుమన్నాడు పెళ్ళాంమీద సత్తెమ్మ వెళ్ళిపోయాక

"గట్టిగా అడిగితే దానిక్కోపం వచ్చి మానేస్తుందండీ. నేను చేసుకోలేను. ఈ కాలనీలో ఇంకెవరూ దాన్ని కాదని చెయ్యరు. అందరూ అదేమాట చెబుతున్నారు" వివరించింది సుభద్ర

"ఏం ప్రపంచం గొడ్డుపోయిందా? ఈమె తప్ప మీకు గతి లేదా! చిన్నపని చెయ్యలేకపోతే మొగుణ్ణి ఝాడించి పడేస్తారు. ఇంకా వళ్ళు మండితే విడాకులిచ్చి పారేస్తున్నారు మీ ఆడవాళ్ళు. కానీ పని మనిషిని మాత్రం భర్తకంటే ప్రేమగా, గౌరవంగా చూసుకుంటున్నారు. భర్త పోస్టు పనమ్మాయికంటే హీనమయ్యింది" మొత్తం స్త్రీ జాతిపై కోపం వచ్చి తిట్టడం ప్రారంభించాడు.

ఇంతలో కూతురు స్వాతి రివ్వుమంటూ పరిగెత్తుకుని వచ్చి చెప్పింది "డాడీ! పనమ్మా ఇంతమంది సార్లని జూసినా మీ డాడీలాంటి కోపం సారుని ఎక్కడా చూడలేదు అంది" సుభద్ర అక్కడి నుంచి తప్పుకుంది.

మర్నాడు "ఈనెల పదిరోజులు రాలేదు నీ గారాల పనమ్మాయి జీతం ఇరవై రోజులకే ఇవ్వు" ఆదేశించాడు.

సుభద్ర మొహం చూసి "నువ్వేంత భయపడి చావకు, నేనిస్తాలే" అన్నాడు. అమ్మయ్య అనుకుంది సుభద్ర తానే స్వయంగా జీతం ఇస్తూ "సత్తెమ్మా! ఈనెల ఇరవై రోజులకే జీతం ఇస్తున్నా, నువ్వు పదిరోజులు రాలేదు" అన్నాడు కాస్త ఆనందం మాటల్లో కనబరుస్తూ

చాపిన చెయ్యి వెనక్కి తీసుకుంటూ "అంటే ఏందిసారూ! మేం పెళ్ళిళ్ళకీ, చావులకీ పోవద్దా! మాకు రోగాలు రావద్దా! మీ ఉద్యోగస్తులకి రకరకాల శెలవులుంటాయి. పెట్టుకుంటారు. మేమెట్లా చెయ్యాలె! వద్దులే మొత్తం జీతం నువ్వేఉంచుకో" అనేసి విసవిసా వెళ్ళిపోయింది సత్తెమ్మ.

మూడు రోజులు సుభద్ర గిన్నెలూ, బట్టలూ చేసుకుంది ముక్కుతూ మూలుగుతూ. నాలుగో రాత్రి చెప్పింది సుభద్ర "ఆ జీతం తగ్గించే పిచ్చి పిచ్చి ఆలోచనలు మాని మర్యాదగా మొత్తం జీతం ఇస్తే వస్తానంటోంది లేదా జీవితాంతం పనిమనిషి లేకుండా బ్రతకవలసి వస్తుందంది"

"తనే వచ్చి చెప్పిందా?" పళ్ళు పటపట కొరుకుతూ అన్నాడు.

"లేదు పక్కింటావిడ ఫోన్ అనిపిలిస్తే మీరేమో అని పరిగెత్తాను. తీరాచూస్తే ఫోన్‌లో సత్తెమ్మ. అలా అని చెప్పి పెట్టేసింది"

ఆఖరికి ఫోన్‌లో బ్లాక్‌మెయిల్ చెయ్యగల స్థితికి ఎదిగిపోయిందన్నమాట. మాటలు కూడా మర్చిపోయి ఆశ్చర్యపోవడం సుబ్బారావ్ వంతయ్యింది.

తనమీద విజయం సాధించి పనిలో చేరి మొత్తం జీతం తీసుకున్న సత్తెమ్మను చూస్తుంటే సుబ్బారావ్‌కి ఒళ్ళంతా కారం రాసుకున్నంత మంటగా ఉంటోంది. తనని ఆతనిలా కొరకొరా చూస్తుండడం కనిపెట్టిన సత్తెమ్మ "పని మనుషులతో పని ఆడవాళ్ళు చేయించుకుంటారు. మగాళ్ళు మధ్యలో దూరడం బావుండదు" అని ఒక చిన్న వార్నింగ్ లాంటిది ఇన్‌డైరెక్ట్‌గా సుభద్రచేత పంపింది.

అది తెలిసి మరింత రగిలిపోయాడు సుబ్బా



రావ్. చిన్నప్పటి నుంచీ అమ్మా, నానమ్మ తనకెంతో భయపడి అన్నీ అమర్చేవారు కోపధారి, తాత పోలిక అని మురుస్తూ. అలాంటి తను అఫ్టరాల్ ఒక పని మనిషి చేతిలో ఓడిపోవడమా! శివ శివా! మయసభలో అవమానింపబడిన దుర్యోధనుడిలా కుతకుతా ఉడుకుతున్నాడు.

ఓ రోజు ఆదివారం. గిన్నెలు తోమి వెళ్ళిపోతూ సత్తెమ్మ గేటు దగ్గర కనబడింది. సుబ్బారావ్‌కి మొక్కలు పాదుచేస్తూ ఉండగా. ఆమె కులుకు నడకా, వాలకం చూసి మనసులోనే మండిపడి "చూడు సత్తెమ్మా! కాలర్ వెనక మురికి వదలడం లేదేమిటి" అన్నాడు ఇప్పుడేమంటావ్ అన్నట్టుగా

గేటు తీస్తున్నదల్లా ఆగి చేతిలో బుట్ట కిందపెట్టి "చూడు సారూ! నాదేంపోయింది గట్టిగా రుద్ది రెండు బాదెయ్యగలను షర్టు చిరుగుతుంది. బైట తిరిగే మగాళ్ళు తలకెక్కువ మానె రాయొద్దు. బజార్లో దుమ్మంతా తలకి పట్టుకుని చొక్కాలు పాడౌతాయి" అంటూ ఒక ఉచిత సలహా పారేసి విలాసంగా వెళ్ళిపోయింది సత్తెమ్మ. పళ్ళు మానేసి ఈసారి పెదాలు కొరుక్కున్నాడు సుభద్ర తలుపు చాటునుంచి కిసుక్కున నవ్వింది.

సుభద్ర పని భర్తకీ, పని మనిషికీ మధ్య పిల్లికి చెలగాటం ఎలక్కి ప్రాణ సంకటంగా తయారవయ్యింది. ప్రతిరోజూ ఇద్దరూ ఒకరిపై ఒకరు యుద్ధానికి సన్నద్ధులవుతున్నారు.

ఓ రోజు సుబ్బారావ్ "ఇదిగో ఈనెల పది సబ్బులు చేసింది. ఇలా అయితే నేను సన్యాసుల్లో కలవాలి. కాస్త ఒళ్ళు దగ్గర పెట్టుకుని సబ్బులు వాడమని చెప్పు" అని ఓ బాణం వేశాడు.

"చూడు బిడ్డా! నీ సబ్బునేమన్నా పులుసు చేసుకున్నానా! కూరొండుకున్నానా! నీ ఎదురుగానే ఉతుకుతున్నా కదా గుడ్డల్ని" అని మరో బాణంతో తిప్పికొట్టింది సత్తెమ్మ.

ఒకరోజు తన పాంట్ జేబులో ఉండ కట్టి ఉన్న కర్చీఫ్ తీస్తూ "జేబులో కర్చీఫ్ ఉంచి ఎలా ఉతికి ఆరేసింది? " అని ఒక అస్త్రంతో సమాధానం చెప్పింది.

ఇలా ఇద్దరూ అత్తా, కోడళ్ళలా ఒకరి వెంట ఒకరు పడడంతో మధ్యలో సుభద్రకి చచ్చేబాధయ్యేది. వదలమంటే పాము క్కోపం కరవమంటే కప్ప క్కోపం.

"దుప్పట్లు, పిల్లోకవర్లు బాగా మెరవట్లేదని" ఒక రోజు గొణిగాడు. "ఒక వాషింగ్ మెషిన్ కొనుక్కో" మని సలహా ఇస్తూ "ఏదో నీ మొహం చూసి ఈ ఇంట్లో పని చేస్తున్నా" అనేసింది సత్తెమ్మ "అంటే చిన్నప్పట్నుంచీ అల్లారుముద్దుగా పెరిగిన నా మొహం పాపిష్టిదా? అంటూ అంతెత్తున ఎగిరిపడ్డాడు సుబ్బారావ్.

"పోనిద్దురూ! నేనామె సంగతి చూసుకుంటాను. మీరా విషయం మర్చిపోండి" అని ఊరడించింది సుభద్ర.

ఒకరోజు వాళ్ళాఫీసరును భోజనానికి పిల్చాడు సుబ్బారావ్. మర్యాదలన్నీ అయినాక ఇల్లంతా చూపించి కాంపౌండ్ వాల్, మొక్కలు చూపిద్దామని ఇంటి వెనకకి తీసుకొచ్చాడాయన్ని.

సరిగ్గా ఎదురుగా తిరగబడి నిలబడ్డ చీపురు ఈనెలు ఫ్లవర్‌వాజ్‌లోని పువ్వుల్లా విచ్చుకుని ఉన్నాయి. వాకిలి ఊడ్చిన తర్వాత చీపురుని స్టైల్‌గా విసిరిన సత్తెమ్మ చేతి హాటం మహిమ అది సుబ్బారావ్‌కి ఆ చేవురు చూడగానే బాస్ ముందు తలకొట్టేసినట్టయ్యి తాను అపురూపంగా పెంచుతున్న వృక్షరాజముల గురించి చెప్పడం మానేసి మౌనంగా ఉండిపోయాడు.

"చీపురు సరిగా పెట్టడం రాని ఆమె ఒక ఆడదేనా?" అని హుంకరించాడు మర్నాడు.

"పది మంది ఇళ్ళలో పనిచేసే వాళ్ళం మీరిచ్చే బోడి నూట యాభై రూపాయలకి ఇల్లాలిలా ఇంటెడు చాకిరీ చెయ్యాలనుకోవడం అవివేకం" అన్న అర్థంతో జవాబు వచ్చింది.

సత్తెమ్మ వచ్చి వెళ్ళేంత వరకూ లోపల కూర్చుని సలసలా మరుగుతుంటాడు సుబ్బారావ్ ఆ సమయంలో బెడ్రూమ్‌లో అడుగుపెడితే ఛాలెంజ్‌లు వినిపిస్తుంటాయి సుభద్రకి సత్తెమ్మనుద్దేశించి. కిచెన్‌లోకి వెళితే 'ఏమిటట'? అన్నట్టు కనుబొమలెగరేస్తుంది సత్తెమ్మ. 'ఏమో నాకు తెలియట్లేదు

మిగతా 76వ పేజీలో...

ఉషారువుట్టి చేతిని ఒళ్లంతా పాకించాడు. వదులు చేయగలిగినంత మేరకు బట్టలు వదులుచేసి తోడ్ప డింది సరోజ. ముద్దుపెట్టుకోడానికి మాత్రం కుదరలేదు.

ఇంటికొచ్చాక ఏదోసాకు చెప్తే రజని నమ్మి వూరుకుంది. కానీ మర్నాడు పొద్దున క్రితం రాత్రి సినిమాలో పాట 'హమ్' చేస్తూంటే "సరోజా ఆపాటే పాడుకుంటోంది, మీరూ అదే పాట పాడుతున్నారు. కొంపదీసి ఇద్దరూ కలిసి సినిమాకెళ్లారేమిటి?" అంది మామూలుగానే. గతుక్కుమన్నా సర్దుకుని "పొద్దున్నే రేడియోలో ఆపాట వచ్చిందిగా. అదే గుర్తొచ్చి పాడుకుంటు న్నాను. సరోజా విందేమో" అని బుకాయించాడు. రజని "ఎప్పుడొచ్చింది ఆపాట ?" అని తరచి అడగలేదు. బతికిపోయాడు.

మధు ఉద్యోగ ప్రయత్నాలు సాగుతున్నాయి. రంగారావు గట్టిగానే ప్రయత్నిస్తున్నాడు. రజని మధుని అప్యాయంగానే చూస్తోంది. అన్నిట్లోనూ ఉత్సాహపరుస్తోంది. కొన్నిట్లో అతను ఉత్సాహం చూపలేదు.

ఓరోజు రాత్రి దుప్పట్లు మార్చడానికి రజనికి రంగా రావు సాయం చేస్తున్నాడు. పరుపు కింద నుంచి నిరోధ్ పాకెట్టు కింద పడింది. ఇద్దరూ మొహా మొహాలు చూసుకున్నారు. రంగారావుకి ఎప్పుడో ఆపరేషన్ అయింది. నిరోధ్ పాకెట్టు ఇంట్లోకి రావలసిన అవసరం ఏముంది? రంగారావు రజని కేసి సంగతేమిటన్నట్టు చూశాడు. రజని "మీరేమీ అనుకోనంటే చెప్తాను. ఇవేళ మధ్యాహ్నం పిల్లలు స్కూలుకెళ్లారు. నేను కుట్టు క్లాసుల కెళ్లాను. మధు ఒక్కడూ ఇంట్లో వున్నాడు. సరోజకి కాలేజీ సెలవులు కాబట్టి వస్తూపోతూ వుంటుంది. వాళ్లిద్దరి పనే అనుకుంటా. చూడండి రెండు నిరో ధ్‌లు అయిపోయాయి. ఇంటికి రాగానే దుప్పట్లు నలిగి వున్నట్లు అనిపించింది. అందుకే అంతగా మాయకపోయినా మారుద్దామన్నాను. మధు బుద్ధి మంతుడే. సరోజ అతన్ని చెడగొట్టినట్టుంది అంది.

రంగారావు ఆలోచనలో పడ్డాడు. రజని చెప్పిందిం జరగడానికి ఆస్కారం ఉంది. సరోజకి తనంటే వెర్రి. మధు తనలాగే ఉంటాడు. యవ్వ నంలో ఉన్నాడు. అందువల్ల వాడంటే మోజుపడి వుంటుంది. తనతో వ్యవహారం మందకొడిగా సాగుతోంది. సినిమాకు లాకెళ్లి పదిహేను రోజు లయినా తను మళ్లీ చొరవ తీసుకొని ఏ లాడ్జికో లాకెళ్లిలేదు. వయస్సులో వున్న పిల్ల. ఉరకలే స్తోంది. హాల్లోనే అంత ఇదిగా ఒళ్లప్పగించిన మనిషి మొగాడు ముందుకు దూకి మిగతాపని పూర్తిచేయాలని ఆశించడంలో ఆశ్చర్యంలేదు. కానీ తన ఇబ్బందులు తనవి. తనకి అంత అవసరమూ లేదు. చక్కటి భార్య వుంది. అప్పుడప్పుడు సరదాగా, తన అహం తృప్తిపడేటట్టు పైపైన సాగించినా తనకు నష్టంలేదు.

కానీ ఇవన్నీ ఆ అమ్మాయి ఎలా అర్థం చేసుకో గలదు? తనను కొన్నంత తెగువ కనబరచనప్పుడు వదిలిపెట్టేసింది. మధుని పట్టింది. తనను అడ్డం పెట్టుకొని ట్యూషన్ల పేరుతో మధుని ముగ్గులో లాగి వుంటుంది. కుర్రాడు, వాడికేముంది? పెళ్లాం, పిల్లలు లాంటి బాదర బందీ లేదు. అందమైన పిల్ల వచ్చి ఒళ్లో పడుతోంది. హాయిగా స్వానం చేసి వదిలిపెట్టి వుంటాడు. రజని కుట్టు క్లాసులు వారానికి రెండు రోజులు. అంటే వీళ్ల కలయిక వారానికి రెండుసార్లన్నమాట. ఒకవేళ బయట సినిమాలకు వెళితే అది బోనస్ అన్నమాట.

రంగారావు మనసు బాధపడింది. తన కేండి డేటు పార్టీ ఫిరాయించినందుకు తనకు పూర్తి హక్కుందనుకొన్న వస్తువు మధు పరం అయిపో యినందుకు. 'కుర్రవాడు మధుని మరిగిన తర్వాత సరోజకు తనకు తిరిగి దక్కడం అసంభవం. కానీ మధుని కొనసాగనీయకూడదు. తన మనిషిని కాజేస్తాడా? వెధవ. వీళ్లిద్దర్నీ దూరం చేయాల్సిందే. కానీ ఎలాగ? అన్నయ్య దగ్గరికి పంపించేద్దామంటే బాగుండదు. ఇన్నాళ్లకు అన్నయ్యకు ప్రత్యుపకారం చేస్తానని కబుర్లు చెప్పి, ఉద్యోగం దొరకకుండానే పంపేయడం బాగుండదు. ఇల్లు మారడం ఒక్కటే ఉపాయం.'

ఇల్లు మారుతూంటే రజని నవ్వుకుంది. తన వస్తువు అవతలి వాళ్లు కాజేస్తే ఎంత బాధ కలుగుతుందో రంగారావుకి కూడా తెలిసి వచ్చినం దుకు. తనొక్కత్తే ఆ బాధపడింది ముందులో. సినిమాకు ఇద్దరూ కలిసి వెళ్లారని తెలియ డంతో నిరోధ్ కొనుక్కొచ్చి నాటకమాడింది. భర్త సులభంగా నమ్మేడు. పాపం మధు, బుద్ధిమం తుడు. సరోజకి అతనంటే ఇష్టమని అబద్ధాలు చెప్పి వాళ్లిద్దర్నీ సంధాన పరుద్దామని చూసినా 'ఈ గొడవలన్నీ ఎందుకు పిన్నీ' అంటూ తప్పించుకున్న మంచివాడు. తన స్వార్థంకొద్దీ అతనిమీద బురద చల్లింది. పోన్లే, ఈయన ఎవరితోనూ ఆ మాట ఎత్తకపోవచ్చు. భగవంతుడు తన పరిస్థితి అర్థం చేసుకొని మన్నిస్తాడు అనుకొని సర్దిచెప్పుకుంది.

ఇదీ రజని కథ. అర్నెల్ల తర్వాత వచ్చేసరికి రంజిత్ కనబడ్డాడు. ●

72వ పేజీ తరువాయి.

తల్లీ అన్నట్టు' నాలిక బైటపెట్టి కొట్టి పారెయ్యడం సుభద్ర వంతయ్యింది.

వీళ్లిద్దరి సైగలూ చాటునుంచి చూసిన సుబ్బా రావ్ భార్యమీద భారీ ఎత్తున ఎగిరాడు. భర్తని వాజమ్మ కింద జమకట్టి పనమ్మాయితో ఆమె కుమ్మక్కవడాన్ని తీవ్రంగా నిరసించాడు.

సుభద్ర ఓ అరగంట కన్నీక కడవయ్యింది. ఊరు కోబెట్టి ఆమెనొక నుంచి సినిమాకి తీసుకువెళ్ళి హోటల్లో లంచ్ ఇప్పించవలసొచ్చింది. ఇలా భార్య భర్తల ప్రైవేట్ లైఫ్‌ని కూడా ఎఫ్టెక్ట్ చేస్తున్న సత్తెమ్మ మీద మరింత కక్ష పెంచుకున్నాడు సుబ్బారావ్.

ఓ రోజు మధ్యాహ్నం సుబ్బారావ్ లేనప్పుడు సత్తెమ్మ దగ్గర కళ్ళ నీళ్ళు పెట్టుకుంది సుభద్ర. గిన్నెలు తోమి చేతులు కొంగుకు తుడుచుకుంటూ పక్కకొచ్చి కూర్చుంది. ముద్దుల పనమ్మాయి. నీ రాగాల పనమ్మాయి ఇలా చేసింది. అలా చేసింది అంటూ సతాయిస్తూ తేరూ, ఆలా ఇద్దరి మధ్యా తాను నలుగుతున్న తేరూపి వరించింది సత్తెమ్మకు.

"చూడు బిడ్డా! ఇన్ని రోజుల సందీ ఏదో సిన్నోడు అని ఊరుకున్నా! నాతో ఎదురు పడనీకి ధైర్యం లేక నిన్ను మద్దెలబెట్టి సత్యాస్తుండు. ఇంకోసారి నా పేరుతీస్తే సుబ్బారావ్ సార్ నా చెయ్యట్టుకు న్నాడని కాలనీ అంతా బోయి చెబుతా. ఇగ జూస్కో జిందగీలో కార్యాలయినా మీరే జేస్కో వాల. ఇదే చెబతన్నా! ఇట్టనే బోయి చెప్ప "అంటూ" నీకేం బయ్యం నేదు. నా బిడ్డలాంటి దానివి అని ఊరడించింది సత్తెమ్మ.

ఓరోజు సాయంత్రం బిర్లామందిర్ వెనక కూర్చుని ప్రశాంతంగా కొబ్బరి ముక్క తింటున్నప్పుడు కోపంతో తనని నౌబత్ పహాడ్ మీదనుంచి తోసెయ్యడు కదా అని బెదురుతూ మనసులో బాలాజీకి దణ్ణం పెట్టుకుంటూ సత్తెమ్మ చేసిన హెచ్చరిక సుబ్బారావ్ చెవిన వేసింది సుభద్ర.

ఒక్కసారి మిస్సైతే సుబ్బారావ్ తలలో పేలిన ట్లయ్యి మ్రాన్పడిపోయాడు. ప్రత్యర్థి కొట్టిన చావు దెబ్బకి టోటల్ సరెండరయినప్పటి స్థితి! అన్యధా శరణం నాస్తి! త్వమేవ శరణం మమ! అన్నప్పటి వైరాగ్యస్థితి!

భర్త మొహం చూసే ధైర్యం లేని సుభద్ర కొబ్బరిముక్క తింటూ తలొంచుకొని ఉండడంతో అతని ముఖ పరిణామాలనామె గమనించలేదు.

ఎటువంటి స్పందన వినబడక పోవడంతో ఆమె మెల్లగా తలెత్తింది. ఆగ్రహోదగ్రుడవుతాడనుకున్న వాడల్లా అతి విశ్రాంతిగా ఆమెవైపు చూస్తున్నాడు భర్త. ఆమెకు షాక్ తగిలినంత పనయ్యింది. ఆమె చేతిలో చెయ్యిలేస్తూ "ఇదే ప్రమాణం చేస్తున్నాను సుభద్రా! ఇంకెప్పుడూ ఆమె గురించి కనీసం ఆలోచన కూడా చెయ్యను అన్నాడు గుడి శిఖరంవైపు చూస్తూ.

"సృష్ట్యాది నుండీ స్త్రీ చేతిలో పురుషుడు ఓడిపో తూనే ఉన్నాడు భవిష్యత్తులో కూడా ఓడిపోతూనే ఉంటాడు. స్త్రీకున్న బ్రహ్మాస్త్రం ఇదే. దీనిని ప్రయో గించిన తర్వాత మరి తిరుగులేదు. ఎవరన్నారు స్త్రీ బలహీనురాలని! మహాశక్తి సంపన్నురాలు స్త్రీ... ఇలా సుబ్బారావ్ నోటి నుంచి అశువుగా వ్యాసాలు రాసాగినాయ్. సుభద్ర చిత్తరువులా నిలబడిపో యింది.

ఆ రోజునుండీ సుబ్బారావ్ సత్తెమ్మను పూర్తిగా మరిచిపోయి, పురుషవాదిగా మారిపోయి గొప్ప రచయిత అయిపోయాడు ●